ప్రజాశక్తి
బుధవారం 26 మార్చి 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



కుష్టు వ్యాధి నివారణపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు: కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి అందుకు తగిన విధంగా చికిత్సలు తీసుకోవడం ద్వారా అంగవైకల్యం జయించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ సుజాత అన్నారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కుష్టు వ్యాధిపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ వి సుజాత ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ నెలలో కుష్టు వ్యాధి పై జరిగిన కార్యక్రమం గురించి సెక్టార్ వారిగా సమీక్ష నిర్వహించి ఈ నెలలో జరిగిన పురోగతిని తెలుసుకున్నారు. కుష్టు వ్యాధిని ప్రారంభ దశలో గుర్తించి వారికి తగు విధమైన చికిత్స అందించి అంగవైకల్యం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా కుష్టు ఎయిడ్స్ టిబి అధికారి డాక్టర్ ఎస్ ఖాదర్ వలీ మాట్లాడారు. జిల్లా న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేంద్రబాబు, టిహెచ్ వార్డ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత, ఫిజియోథెరపిస్ట్ నరసింహులు, డీపీఎంఒలు డి ఎఫ్ ఐ టి ఏ ఓ సతీష్, మల్లమ్మ పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న డిఎంహెచ్ఓ

పొలిటికల్ బిజినెస్‌మెన్స్..!

◆ఎన్నికల వరకు సేవ...తర్వాత పోవయ్యా..
◆పేదల బలహీనతతో వ్యాపారం
◆'వేమిరెడ్డి'కి ప్రత్యేక స్థానం

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

ఒకప్పుడు రాజకీయ నాయకులు నిత్యం ప్రజలతో ఉండి. కష్ట, సుఖాల్లో నేనున్నా నంటూ భరోసాగా నిలిచేవారు. అందుకే అనేక రాజకీయ కుటుంబాలకు ఇప్పటికీ ప్రజలు రాయల్టీగా కొనసా గుతున్నారు. ఇటీవల కాలంలో వ్యాపారవేత్తలు డబ్బుల సంచులతో రాజ కీయాల్లో వచ్చేశారు. అధికారం అనుభ వించ డానికి రాజకీయ వ్యాపా రులుగా మారిపోతు న్నారు. పేద ప్రజల ఆ ర్థి క బలహీనతలను తమ రాజకీయ స్వార్థానికి ఉపయోగిం చుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. జిల్లా వ్యాపితంగా టిడిపి, వైసిపి, కాంగ్రెస్, ఇలా అనేక మంది రాజకీయ నాయకులు ఎన్నికల ముందు వరకు చారిటిబుల్ ట్రస్ట్‌లు ఏర్పాటు చేసి, పేద ప్రజల కోసమే జీవిస్తున్నట్లు నటిస్తున్నారు. ఎన్నికలు ముగిసిన తరువాత ట్రస్ట్‌లను మూటకట్టి మూలనపెట్టేస్తున్నారు. 1994 సమయంలో అల్లూరు కేంద్రంగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి చారిటిబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఆ నియోజకవర్గంలో ఎక్కడా చిన్న సమస్య వచ్చినా విపిఆర్ ట్రస్ట్ వాలిపోయి సాయం చేసేది. ఎన్నికల్లో గెలవడం, మంత్రి పదవి వచ్చిన తరువాత ట్రస్ట్ కార్యక్రమాలు మూలనపడ్డాయి. ఇటీవల అమెరికా నుంచి వచ్చిన కాకర్ల సురేష్ చారిటబుల్ ట్రస్ట్ పేరుతో ఉదయగిరి నియోజకవర్గంలో నానా హంగామా చేశారు. ఎన్నికలకు ముందు క్యాంటీన్లు పెట్టి పేదలకు అన్నం పెట్టారు. మెడికల్ క్యాంపుల పేరుతో ఒక బస్సును (సంజీవని ఆరోగ్య రథం) నియోజకవర్గ మంతా తిప్పారు. ఎన్నికలు ముగిశాక ఎంఎల్ఎ అయ్యాక అన్నా క్యాంటీన్ లేదు. బస్సు కనిపించడం లేదు. కావలి ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ఎన్నికలకు ముందు కావ్య చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. స్కూల్ పిల్లలకు బ్యాగులు పంపిణీ చేశారు. పేదల పెళ్లిళ్లకు (పెళ్లి పందిరి) సాయం చేశారు. ఎస్‌సి కాలనీల్లో అంబేద్కర్ విగ్రహాలు, బాబుజగ్జీవన్ రామ్ విగ్రహాలు పెడతామని వాగ్దానం చేశారు. ఎన్నికలు ముగిశాక ట్రస్ట్ సేవలు కనిపించడం లేదు. కావలి నియోజకవర్గంలో ఎంఎల్ఎ కావాలని ఆశపడిన పసుపులేటి సుధాకర్ (పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్) ఏర్పాటు చేసి కరోనా సమయంలోనూ, పేదల వివాహాలకు , దేవాలయాలకు, పేదలకు సాయం చేశారు. ఎన్నికలు ముగిశాయి. కనిపించకుండానే వెళ్లిపోయారు. కావలి మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి (రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్) పెట్టి ఎంఎల్ఎ అయ్యేవరకు నడిపారు. తరువాత మూసేశారు. ప్రస్తుత ఎంపి బీద మస్తాన్‌రావు (బిఎంఆర్ ట్రస్ట్) ఏర్పాటు చేశారు. మెడికల్ క్యాంపులు, రకరకాల సేవలు చేశారు. ఇప్పుడు కనిపించడం లేదు. మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్‌రెడ్డి (వంటేరు వరదారెడ్డి చారిటబుల్ ట్రస్ట్) ఇప్పుడు అడ్రసు ఎక్కడుందో తెలియదు. కేవలం ఎన్నికల కోసం భోజనం, మెడికల్ క్యాంపులు, పెళ్లి కానుకలు, ఇచ్చిన నేతలు ఎన్నికలు ముగిశాక పోవయ్యా అంటున్నారు. కేవలం ఎన్నికల కోసం , రాజకీయాలను వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు ఎదుర్కొం టున్నారు. ఇందుకు భిన్నంగా కొందరు నాయకులు రాజకీయాలకు సంబంధం లేకుండా వ్యవహరిసు ్నారు. కోవూరు నియోజకవర్గంలో నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి ట్రస్ట్ పేరుతో ఆయన కుమారుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కొందరు సాయం అందిస్తు న్నారు. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పబ్లిసిటికి దూరంగా కష్టమని పేదలు ఎవరు వెళ్లినా తమ వంతుసాయం చేస్తున్నారు. వైద్యసేవలు అందిస్తున్నారు. ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తమ ప్రాంతానికి చెందిన పేదలు ఎవరు వెళ్లిన తనవంతు సాయం చేస్తున్నారని ఆ ప్రాంత ప్రజలంటున్నారు. మంత్రి పి. నారాయణ నగరంలోని అనేక మంది పేదలకు వైద్యసేవల తోపాటు, తోపుడు బండ్లు, అనారోగ్యం సరిగా లేనివారికి సాయం అందజేస్తూ మానవత్వం చాటుకుంటున్నారు.

> " ఏరు దాటే వరకు ఓడ మల్లయ్య...ఏరు దాటాక బోడి మల్లయ్య " ఈ సామెత ప్రస్తుత రాజకీయ నాయకులకు సరిపోతోంది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికలకు ముందు ట్రస్టుల పేరుతో నానా హంగామా చేసిన నాయకులు, ఎన్నికలు ముగిసిన తరువాత ఎవరైనా సాయం అడిగితే పోవయ్యా అంటున్నారు. పేదరికాన్ని అడ్డం పెట్టుకొని ఉచిత భోజనం, మెడికల్ క్యాంపులు, పెళ్లిలకు ఆర్థిక సాయం. స్కూల్ పిల్లలకు బ్యాగులు. మంచినీరు అంటూ సేవ చేసిన నాయకులు ఎన్నికల తరువాత మొత్తం మడతపెట్టేస్తున్నారు. ఈ పరిణామాలు చూస్తున్న జనం పొలిటికల్ బిజినెస్‌మెన్స్ అంటూ ఎద్దేవా చేస్తున్నారు. విపిఆర్ ట్రస్ట్‌మాత్రం ఇందుకు భిన్నంగా కనిపిస్తోంది. రాజకీయాలకు సంబందం లేకుండా తమ సేవలు కొనసాగించడంతో అభినంది స్తున్నారు...

ఎన్నికలకు ముందు ఉదయగిరిలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్

'వేమిరెడ్డి'ది ప్రత్యేక స్థానం..!

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి (విపిఆర్ పౌండేషన్) దంపతులు రాజకీయాలకు సంబంధం లేకుండా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాజకీయాల్లోకి రాక ముందే విపిఆర్ విద్య, విపిఆర్ వైద్యం, పేదలకు మినరల్ వాటర్ ప్లాంట్ ఉచితంగా ఏర్పాటు చేసి సేవ చేస్తున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపిగా, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఎంఎల్ఎగా గెలిచిన తరువాత వారి ఫౌండేషన్ సేవలు మరింత విస్తరించారు. ఇటీవల కాలంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాపితంగా ఇటీవల ఆత్మకూరులో రూ.60 లక్షలతో 150 మంది వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. సాయం కోరి వచ్చేవారి సొంత నిధులు ఖర్చు చేస్తున్నారు. రంజాన్ సందర్భంగా దర్గాలకు కూలర్లు ఇచ్చారు. ప్రశాంతిరెడ్డి కంటి ఆపరేషన్లు చేయించారు. కోవూరులో పోలీసు స్టేషన్లు వాహనాలు అందించారు. కందుకూరులో 150 ట్రైసైకిళ్లు ఇచ్చారు. మంచి నీటి సాయం కేవలం ట్రస్ట్ ద్వారానే అందిస్తున్నారు. ఎన్నికల తరువాత ఐదేళ్లు జనంతో పనిలేదు అనుకోకుండా విపిఆర్ ఫౌండేషన్ ద్వార చేస్తున్న సేవలను జిల్లా ప్రజలు హర్షిస్తున్నారు.

ఎన్నికల తరువాత మూసేసిన చోట టిఫిన్ అంగడి వెలిసిన దృశ్యం

ఆత్మకూరులో విపిఆర్ ఫౌండేషన్ పంపిణీచేసిన ట్రై సైకిళ్లు

పన్నుల పేరుతో ప్రజలపై ఆర్థిక భారాలు

◆సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ◆సమస్యలు పరిష్కరించాలని మహాధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు : కార్పొరేషన్ అధికారులు తమ ఖజానా నింపు కొనేందుకు ఇంటిపన్ను, కుళాయి పన్నులను పెంచి ప్రజలపై ఆర్థిక భారాలు మోపడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట సిపిఎం నగర, రూరల్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పన్నుల పేరుతో ఆర్థిక భారాలు మోపడం తగదు..ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తూ మహాధర్నా చేపట్టారు.తొలుత భారాషాహీద్ దర్గా ఆవరణం నుంచి కార్పొరేషన్ కార్యాలయం వరకు ప్రజలు, ప్రజా సంఘాలు సంయు క్తంగా భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయం ప్రధాన గేటు ఎదుట మహాధర్నా చేపట్టారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోకి వేళ్లేందుకు వచ్చిన అడిషినల్ కమిషనర్ ఒ.వై. నందన్ వాహనాన్ని ప్రజలు, సిపిఎం శ్రేణులు అడ్డుకున్నాయి.కార్యాల యంలోకి వచ్చి చర్చించండి అని నాయకులకు అదనపు కమిషనర్ సూచన చేశారు. అనంతరం సిపిఎం నాయకులు ప్రజా చైతన్య యాత్రలో ప్రజల నుంచి గుర్తించిన సమస్యలన్నింటిని వినతిపత్రంలో పొందుపరిచి పరిష్కరించాలని అడిషినల్ కమిషనర్‌కు అందజేశారు. అనంతరం మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను ఆమె ఛాంబర్‌లో కలిసి మరో వినతిపత్రం అందజేశారు. బడ్జెట్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికిచర్యలు తీసు కోవాలని కోరారు. అనంతరం మీడియాతో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ నగర,రూరల్ నియోజక వర్గాల పరిధిలోని 54 డివిజన్లలో ఆయా ప్రాంతాల సిపిఎం శాఖల ఆధ్వర్యంలో 'ప్రజా చైతన్య యాత్ర'లు నిర్వహించాయన్నారు. సిపిఎం సభ్యులు ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారన్నారు. కార్పొరేషన్ ఇంటిపన్నులు విధించి ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతుందని గుర్తించామన్నారు. కుళాయి పన్నులు దారుణంగా ఉన్నాయన్నారు. నగరం మొత్తం దోమల కేంద్రంగా తయారైందన్నారు. ఇలా గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని ఈ మహాధర్నా చేపట్టామన్నారు. ఎన్నికల సమయంలో ప్రస్తుత మంత్రి నారాయణ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దోమల రహిత నగరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చి విస్మరించడం సరికాదన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా చైతన్య యాత్రలో పలు సమస్యలు గుర్తించారన్నారు. ప్రధానంగా నగరం, రూరల్ ప్రాంతాల్లో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని, తక్షణమే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారన్నారు. కుళాయి పన్నులు తగ్గించాలన్నారు. ప్రజల నుంచిగుర్తించిన సమస్యలన్నింటిని పరిష్కరిం చనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహాధర్నాలో సిపిఎం నగర, రూరల్ కమిటీ సభ్యులు జి.నాగేశ్వరరావు, పి.సూర్య నారాయణ, మూలం ప్రసాద్,కాయంబు శ్రీనివాసులు, బి.పి. నరసింహా, కత్తి పద్మా, షేక్ జాఫర్, షేక్ ఫయాజ్, ఏ.వి.రమణారెడ్డి, కె.ఏమేలు, చిరంజీవి, ఒంగోలు సుదీర్, పాటల శ్రీనివాసులు, కె.పెంచలనర్సయ్య, ఎం.డి అబ్దుల్ అజీజ్, కట్టా సతీష్‌కుమార్, ఎస్‌కె ఖలీల్, ఎస్.మాలకొండయ్య, ఎస్‌డి రఫీఅహ్మద్, ఎస్‌కె షంషాద్, డి.సంపత్ కుమార్, బి.నాగేశ్వరరావు, కె.కోటేశ్వరరావు, ఆర్.అజయ్, ఈఎస్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజయ్, ఇమ్రాన్ ఉన్నారు.

కార్పొరేషన్ కార్యాలయం వద్ద మహాధర్నా చేపట్టిన సిపిఎం నాయకులు

మేయర్ స్రవంతికి వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

కాకాణి ఇంటి వద్ద ఉద్రిక్తత..!

అరెస్టు చేస్తారని ప్రచారం - భారీగా తరలివచ్చిన కార్యకర్తలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై మైనింగ్‌కు సంబంధించి నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయన్ను మంగళవారం అరెస్టు చేస్తారని ప్రచారం జరిగింది. దీంతో జిల్లా వ్యాపితంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు పొదలకూరు రోడ్డులోని ఆయన నివాసానికి చేరుకున్నారు. గోవర్ధన్‌రెడ్డి కూడా అక్కడే తమ కార్యాలయాల్లో ఉండి తాను అరెస్టుకు సిద్ధమని, ఎవరు వస్తారో చూస్తానంటూ భీష్మించుకూర్చున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఆయన ఇంటికి వచ్చి నోటీసులు ఇస్తారని ప్రచారం కొద్దిసేపు జరిగింది. దీంతో కాకాణి ఇంటి వద్దే ఉండి పోయారు. కార్యకర్తలు, ఆ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద పెద్దఎత్తున కార్యకర్తలు గుమి ఎకూడారు. ఏ క్షణం ఏమి జరుగుతుందోనని టెన్షన్ వాతావరణం నెలకొంది. రాత్రి పొద్దు పోయే వరకు పోలీసులు కాకాణి ఇంటి వద్ద కనపించలేదు. దీంతో నేడో.. రేపో కాకాణిని అరెస్టు చేయడం ఖాయమనే ప్రచారం జోరుగా సాగుతోంది.

వైసిపి జిల్లా కార్యాలయం వద్ద గుమికూడిన కార్యకర్తలు

కలెక్టర్ల సదస్సు..

అమరావతిలో మంగళవారం సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు కలెక్టర్ ఓ ఆనంద్, ఎస్‌పి కృష్ణకాంత్ హాజరయ్యారు.

సదస్సుకు హాజరైన కలెక్టర్, ఎస్‌పి

మౌలిక సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాశక్తి-కందుకూరు : సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కందుకూరు పట్టణ నివాస ప్రాంతీయ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కందుకూరు మున్సిపాలిటీ వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఎ గౌస్ మాట్లాడుతూ సుందరయ్య నగర్, జనార్ధన కాలనీ, గిరిజన సంఘం సంఘం, ఉప్పు చెరువు ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆయా మూడు ప్రాంతాల్లో నివాసముంటున్న వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలన్నారు. దోమల బెడద నుండి ప్రజల్ని కాపాడాలన్నారు. పారిశుద్ధ కార్మికులను సంఖ్య పెంచి రోజువారీ కాలువలు శుభ్రం చేయాలన్నారు..ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని ,రేషన్ కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. కందుకూరు తహశీల్దార్ కార్యాలయంలో నిర్మించాలని చూస్తున్న పెట్రోల్ బంకును వెంటనే నిలిపివేయాలని కోరారు. 26 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ మేనేజర్‌కి అందజేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ ఎ గౌస్, పట్టణ కమిటీ సభ్యులు ఎస్.కె మున్వర్ సుల్తానా ,ఎం పద్మ ,ఎస్ కే మల్లికా ,ఎస్ పవన్ కుమార్ ,టి వెంకట్రావు, డి ఎం రాయుడు, ఎం ప్రసాద్ ,డి సుభాషిణి, పెంచలమ్మ ఉన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

'టిఆర్ఆర్'లో జాబ్ మేళా

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివద్ధి సంస్థ, కళాశాల ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ జాబ్ మేళాలో హెటెరో డ్రగ్స్, ఎస్బిఐ కార్డ్స్, ఏరీస్ ఆగ్రో లిమిటెడ్, డైకిన్, ఆల్ టూయిస్ట్, గ్లోబల్ ఫ్యాక్టరీస్ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు. సభకు అధ్యక్షత వహించిన టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ఉద్యోగార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.. ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరావు సహకారంతో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళా కందుకూరు పరిసర ప్రాంతాల నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సీడ్ ఆప్ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాస్‌రావు ,ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివద్ధి సంస్థ కందుకూరుకు చెందిన కో-ఆర్డినేటర్ ఇమ్రాజుమాట్లాడారు. మొత్తం 150 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. వీరిలో 65 మంది వివిధ కంపెనీల ఉద్యోగాలకి సెలెక్ట్ అయ్యారు. ఉద్యోగాలకి సెలెక్ట్ అయిన వారిని కళాశాల ప్రిన్సిపాల్, నైపుణ్యాభివద్ధి సంస్థ ప్రతినిధులు అభినందిస్తూ వారికి నియామక పత్రాలు అందజేశారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్, డాక్టర్ పి రాజగోపాల్ ఉన్నారు.

బియ్యం పట్టివేత

గుడ్లూరు రూరల్ : మండలంలోని పూరేటిపల్లి గ్రామవెలుపుల అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న అశోక్ లేలాండ్ వాహనంలో 70 బస్తాల పిడిఎస్ రైస్ స్వాధీనం చేసుకున్నారు. గుడ్లూరు ఎస్ఐ వై వెంకట్రావు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థినికి అభినందనలు

వలేటివారిపాలెం వలేటివారిపాలెంలోని శ్రీ ప్రగతి పబ్లిక్ స్కూల్లో ఐదవ తరగతి చదువుతున్న మద్దులూరు తనూజ్ నవోదయ పాఠశాలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ దాసరి తిరుమలరావు తెలిపారు. ప్రగతి పబ్లిక్ స్కూల్లో ఐదవ తరగతి చదువుతూ నవోదయకు ఎంపిక కావడం అభినందనీయమని ఆయన తెలిపారు . ఈ సందర్భంగా ఆ విద్యార్థిని అభినందించారు.

కూటమి ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రైతులను కూటమి ప్రభుత్వం దగా చేస్తుందని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలెం వెంగయ్య విమర్శించారు. మంగళవారం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులతో కలిసి రైతులు పండించిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. వెంగయ్య మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వంలోని మంత్రులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలె వెంగయ్య విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను దగా చేస్తుందన్నారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి రైతు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొంటామని జాయింట్ కలెక్టర్ చెప్పారన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. జిల్లా రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు రైతాంగం 500 కోట్ల రూపాయల వరకు నష్టపోయారన్నారు. కొనుగోలు కేంద్రాలు అలం కారప్రాయంగా మారాయన్నారు. రైతులు పుట్టికి సుమారు 3000 నుండి 4000 రూపాయల వరకు నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, మండల కమిటీ సభ్యుడు మోచర్ల రాధయ్య, కందిపాటి రమణమ్మ, ఎస్ కె అజ్జు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని పరిశీలిస్తున్న రైతు సంఘం నాయకులు

మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-కందుకూరు : ఎస్‌సి రిజర్వేషన్లను ఎ బి సి డిల వర్గీకరణకు కృషి చేసిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకష్ణ మాదిగచిత్రపటానికి వందల పాడులో మంగళవారం పాలాభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు వర్ల దేవదాసు మాదిగ మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్‌సి వర్గీకరణ సాధించి మాదిగల జీవితాల్లో వెలుగులు నింప బోతున్న మందకష్ణ మాదిగని మాదిగ, ఉపకులాలు తమ జీవితాంతం గుర్తుంచ ుకుంటాయన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ధన్యవాదాలు తెలిపారు. . తదనంతరం వర్ల దేవదాసు మాదిగ, కాంతారావు మాదిగలను సన్మానించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ కాంతారావు, నాయకులు బ్రహ్మయ్య, పేతురు, కిషోర్ , పెద్దలు లింగయ్య కఆశీర్వాదం, దాసు దావీదు వైస్ సర్పంచ్ నరేష్ జాషువా యువజన సంఘం సభ్యులు రాజేష్ మహేంద్ర నవీన్ ఉన్నారు.

బోన్‌మారో శస్త్ర చికిత్స విజయవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని మెడికవర్ కేన్సర్ ఇన్స్టిట్యూట్‌లో అలోజెనిక్ బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సలు విజయవతంగా పూర్తి చేశామని సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రంగరామన్ వెల్లడించారు. మంగళవారం నగరంలోని మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ మహానగరాలలో మాత్రమే అందుబాటులో ఉన్న బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స జిల్లా ప్రజలకు కూడా చేరువ చేసేందుకు 2023 నవంబర్‌లో నెల్లూరు మెడికవర్ కాన్సర్ ఇన్ఫిట్యూట్ లో ఈ విభాగాన్ని స్థాపించి విజయవంతంగా చికిత్సలు చేస్తున్నామన్నారు. జిల్లా ప్రజల అవసరాలను దష్టిలో ఉంచుకొని ఆసుపత్రి యాజమాన్యం చైర్మన్ డాక్టర్ అనిల్ కష్ణారెడ్డి డైరెక్టర్ హరికష్ణల సహకారంతో మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో అన్ని విభాగాలతో సంసిద్ధంగా ప్రజల సేవలో ఉండేలా ఏర్పాటు చేశారన్నారు. అందువల్లే ఇలాంటి కష్టతరమైన చికిత్స లు ఆరోగ్యశ్రీలో నిరుపేదలకు కూడా వైద్యం కలుగుతుందని అందుకు యాజమాన్యానికి కతజ్ఞతలు తెలుపుతునామన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, మెడికల్ సూపరెంటెంట్ డాక్టర్ యశ్వంత్ రెడ్డి, పిఆర్ఓ చందు వర్మ పాల్గొన్నారు.

జాతీయ పిఎంపి కార్యవర్గ సభ్యులుగా వేణుగోపాల్

ప్రజాశక్తి-నెల్లూరు : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ కోశాధికారి శాఖవరపు వేణుగోపాల్ ది ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పీఎంపీ) జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. మంగళవారం, న్యూ ఢిల్లీ, కనాట్ సర్కస్, నైవేద్యం సమావేశ మందిరంలో జరిగిన జాతీయ కార్యవర్గ సమావేశంలో నెల్లూరు జిల్లానుండి శాఖవరపు వేణుగోపాల్ ను, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి గంగుమళ్ల రాంబాబును కేంద్ర పి.యం.పి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనున్న పలువురు అభినందించారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని వరిగొండలో ఉన్న జ్వాలాముఖి దేవస్థానం హుండీని మంగళవారం లెక్కించారు. గత ఆరు నెలల కాలంగా భక్తులు హుండీలో 2 లక్షలా, 56వేల నాలుగు రూపాయల కానుకలు వేసినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారితాత శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక నేత కోడూరు శ్రీని వాసులురెడ్డి, రాజేశ్వరి దంపతులు కర్పూరం శ్రీనివాస్ రెడ్డి, కాపులూరు మస్తాన్ రెడ్డి, పోట్ల రఘురామయ్య,అర్చకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ శర్మ, బొడ్డుపల్లి మోహన్ కష్ణ ఉన్నారు.

పలుచోట్ల పొలం పిలుస్తోంది..!

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ : గుడ్లూరు మండలంలోని పరకొండపాడు, పూరేటిపల్లి రైతు సేవా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి బి. రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం 3 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జేసి చెప్పారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాలకు డబ్బులు జమ చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తే చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామని కమిషనర్ సూర్య తేజ హెచ్చరించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా నగరంలోని జి.ఎన్.టి రోడ్డు, ఆర్టీసీ బస్టాండు, సర్వోదయ కళాశాల మైదానం తదితర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు.

ఆస్తి పన్ను ఏకమొత్తంలో చెల్లించినవారికి
50 శాతం వడ్డీ మినహాయింపు

ప్రజాశక్తి-కందుకూరు : 2024-25 ఆర్థిక సంవత్సరం ఈనెల 31తో ముగియనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఆస్తి పన్నులను ఏక మొత్తముగా చెల్లించిన వారికి 50శాతం వడ్డీ మినహాయిపునకు అవకాశం కల్పించిందని కమిషనర్ కె అనూష తెలిపారు. కందుకూరు పురపాలక సంఘ పరిధిలోని పన్ను చెల్లింపుదారులు వెంటనే ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు ఈనెల 31 తేది లోపు చెల్లించి ఈ సదావకాశమును సద్వినియోగ పరుచుకోవాలని అమె కోరారు. సకాలములో పన్నులు చెల్లించని యెడల తదుపరి పెనాల్టీతో పన్నులు చెల్లించాలన్నారు. పన్ను చెల్లింపుదారులు (ఆన్ లైన్ ద్వారా) ఇంటి వద్ద నుండే ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు ,నీటి పన్నులు చెల్లించు కోవచ్చాన్నారు.మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు పన్నులు చెల్లించవచ్చును. కావున పన్ను చెల్లింపుదారులు వెంటనే పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివద్ధికి తోడ్పడాలని కోరారు.

ఖాజావలికి ఘన నివాళి

ప్రజాశక్తి-కందుకూరు

బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమానికి పాటుబడిన, విశ్రాంత ఎఎస్‌డబ్ల్యు ఖాజావలి సేవలు చిరస్మరణీయమని ఎపిటిఎఫ్ సీనియర్ నాయకులు ఆర్ హరిబాబు కొనియాడారు. ఖాజావలి 3 వ వర్ధంతి సభ మంగళవారంకందుకూరు పట్టణంలోని ఎన్‌జిఒ భవనం లో జరిగింది. ఈ సభకు పిడిఎస్‌యు మాజీ రాష్ట్ర నాయకులు ఆర్. మోహన్ అధ్యక్షత వహించారు. సభలో హరిబాబు మాట్లాడుతూ ఖాజావలి కందుకూరు చుట్టుపక్కల ఉన్నటువంటి బడుగు బలహీన వర్గ విద్యార్థులను చేరదీసి, వారికి చదువు నేర్పించి ఉన్నత విద్యావంతులు చేశారన్నారు. అనేక మంది పేద విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేవరకు కషి చేశారన్నారు. జె,కోటేశ్వరరావు, లక్ష్మీనర్సు, ఖా జా వలి వీరు ముగ్గురు కలిసి ఈ ప్రాంతంలో దళిత విద్యార్థుల అభివద్ధి కషి చేశారన్నారు. పేద విద్యార్థులకే కాకుండా, విప్లవ కమ్యూనిస్టు ఉద్యమానికి కూడా తీవ్ర నష్టమని ఆయన తెలిపారు. పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి పాలేటి కోటేశ్వరరావు, రైతు కూలీ సంఘం నేత నాంచార్లు, బ్యాంక్ ఎంప్లాయి చిరంజీవి, మాజీ కౌన్సిలర్ అయ్యన్న,లాయర్ బ్రహ్మయ్య, బాల బ్రహ్మం, నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు హాజరత్తయ్య ఉన్నారు.

నవోదయ ఫలితాలలో
శ్రీసాయి స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- ఉలవపాడు

నవోదయ ప్రవేశ పరీక్ష (2005) ఫలితాలలో ఉలవపాడులోని శ్రీ సాయి ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు దార్ల దీక్షిత్ ,పాపన బోయిన. బాల మురళీధర్ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల కరస్పాండెంట్ కేశవరపు వెంకట శేషమ్మ తెలిపారు. ఆమె మాట్లాడుతూ 2025 సంవత్సరానికి గాను పదిమంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొనగా ఇద్దరు విద్యార్థులు సీట్లు సాధించడం చాలా గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం నవోదయ పరీక్షల్లో ప్రతి భ కనబరుస్తున్న విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాము ఆమె తెలిపారు. నవోదయ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీ సాయి పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ .మౌనిక అభినందనలు తెలిపారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ఎస్ఐ నారాయణకు సన్మానం

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎం నారా యణను మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు మంగళవారం పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ఐను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐను టిడిపి నాయకులు కందే మాలకొండయ్య, బోడి సురేష్, షేక్ పరేష్, సురేష్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఎస్ఐ నారాయణను సత్కరిస్తున్న టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాలరావు

ఆస్తిపన్నుపై 50శాతం రాయితీ

ప్రజాశక్తి-నెల్లూరు

ఆస్తి పన్ను పై వడ్డీలో 50 శాతం రాయితీ ఇస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉత్తర్వులను జారీ చేసిందని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులకు తోడు పేరుకుపోయిన కోట్లాది రూపాయల మొండిబకాయిల వసూళ్ల కోసం రాయితీ నిర్ణయాన్ని తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పురపాలక సంఘంలో బకాయిలున్న ఇంటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, మొత్తమును ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో కలుపుకుని ఏక మొత్తంగా చెల్లించిన వారికి వడ్డీ మొత్తంలో 50శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ ప్రకటన ద్వారా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆత్మకూరు పట్టణ ప్రజలు ఈ వడ్డీ రైతు సదవకాశమును వినియోగించుకుని ఆత్మకూరు పురపాలక సంఘం వారికి చెల్లించాల్సిన ఇంటి పనులు, ఖాళీ స్థలం పన్నులు, మొత్తము బకాయిలను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో కలుపుకొని ఈ నెలాఖరులోగా అనగా 31-03-25 తేదీ లోపల చెల్లించి మీ వడ్డీ మొత్తం నుండి 50శాతం రాయితీ పొందవలసినదిగా కోరారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు కట్టవలసిన వారికి వడ్డీలో 50శాతం మినహాయింపు ఇవ్వడం జరుగుతుందని నగర పంచాయతీ కమిషనర్ డి.బాలకృష్ణ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ కార్యాలయంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ఆధ్వర్యంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఇంటి పన్ను, ఖాళీస్థలం పన్ను చెల్లించ వలసినవారు మార్చిలోగా తమ బకాయిలు చెల్లిస్తే వడ్డీలో 50శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ పఠాన్‌నస్రిన్‌ఖాన్ పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ముగ, నిరుపేద కుటుంబానికి చెందిన బాదుల్లా కుటుంబ సభ్యులకు రైస్ బ్యాగ్‌తో పాటు నిత్యావసర సరుకులను బి.వి.రత్నమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎం.వి.ఎన్. ప్రసాద్ దాతృత్వంతో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి కావలి పట్టణ వెంగళరావు నగర్ 23వ వార్డ్‌కు చెందిన ఆటో డ్రైవర్ పక్షవాతంతో, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన షేక్.బాదుల్లా కుటుంబానికి అండగా నిలుస్తున్న హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా చేస్తున్న సేవ ఎంతో అభినందనీయమని కొనియాడారు. విశ్రాంత లెక్చరర్ ప్రసాద్ రావు, రత్నమ్మ పేరుమీద ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో హ్యాపీ సేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్. ఘనిబాషా, గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్ బాషా, ఉపాధ్యక్షులు విజయ్.దేవరకొండ, సంస్థ సలహాదారులు చెవూరు. ప్రభయ్య, బి.వి.రత్నమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎం.వి.ఎన్.ప్రసాద్ రావు, సయ్యద్. నౌషాద్ అలీ, బాదుల్లా కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

నాటుసారా నివారణపై అవగాహన

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో నవోదయం 2.0 అవగాహన సదస్సును, నాటుసారా తయారీ అమ్మకాలపై అవగాహన కార్యక్రమాన్ని ఎక్సైజ్ సిఐ ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ సురేష్ బాబు మాట్లాడుతూ బోగోలు మండలంలోని గ్రామాల్లో ఎక్కడైనా సారాయి తయారుచేసిన విక్రయాలు జరిపిన చట్టరీత్యా నేరమని వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఒ ఎక్సైజ్ పోలీస్, ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

ఆదరణ కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట రైల్వే ఎఎస్ఎంగా పనిచేస్తున్న కుందుర్తి రవి తల్లి నీలవేణి 23వ వర్ధంతి సందర్భంగా భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలోని అనాథలకు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని బిఎంఆర్ యువసేన అధ్యక్షుడు సమీవుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సమీవుల్లా మాట్లాడుతూ కుందుర్తి రవి వారి తల్లి వర్ధంతి కార్యక్రమాన్ని అనాథలతో జరుపుకోవడం వారి మంచి మనసుకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఆదరణ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ కంటేపల్లి సింహాద్రి, ఎస్‌విపాలెం మాజీ సర్పంచ్ భవాని, కుందుర్తి రవి భార్య కుమారి రాధ, మైత్రియి, సురేఖ, బొడ్డు శ్రీనివాసులు, కుందుర్తి రవి కుటుంబీకులు పాల్గొన్నారు.

30న ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని కొలగాని సత్రం ప్రాంతంలో వెలసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం 30వ తేదీ ఉగాది రోజున అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మాజీ శాసన మండల సభ్యులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. 13 సంవత్సరాల క్రితం రాఘవేంద్ర రెడ్డి దాదాపు రెండు కోట్ల రూపాయల సొంత వ్యయంతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించారు. శ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి చేతుల మీదగా స్వామి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట జరిపారు. ఎప్పటినుండి రాఘవేంద్ర రెడ్డి పర్యవేక్షణలో అర్చకులు గోపాలస్వామి, గౌతమ్ స్వాములు నిత్య దూప దీప నైవేద్యాలతో నిత్య కార్యక్రమాలు, ప్రత్యేక పండుగల సందర్భంగా స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం నిర్వహిస్తూ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు. వార్షికోత్సవాన్ని అత్యంత వైభవంగా, కోలాహలంగా నిర్వహిస్తున్నామని రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. నూతన తెలుగు సంవత్సరాది పంచాంగ శ్రవణం సాయంత్రం స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తున్నారు. 30వ తేదీ ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, 6:30 గంటలకు అర్చన తోమాల సేవ, 7:30 గంటలకు కొలుపు, పంచాంగ శ్రవణం, 8:30 గంటలకు నివేదన, బలిహరణ, హారతి, 9 గంటలకు శ్రీవారి సర్వదర్శనం సాయంత్రం 5 గంటలకు సాయంకాలపు అర్చన, సాయంత్రం 6 గంటల నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి ప్రధవాహనంపై విశేష పూల అలంకరణ, సాంప్రదాయ వాయిద్యాలు, సాంప్రదాయ వస్త్రధారణలు, మహిళా కోలాటాలు, బాణాసంచా మోతలతో గ్రామోత్సవం జరుగుతుందని బొమ్మ రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.

కళ్యాణ మహోత్సవం

ప్రజాశక్తి-వరికుంటపాడు : అత్యంత వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా అర్చకులు నిర్వహించారు. వైకుంటపురంలో కలిసి ఉన్నటువంటి శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రవణా నక్షత్రం సందర్భంగా అశోక నగరం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వడ్లమూడి నాగేంద్రబాబు లక్ష్మీ శిరీష దంపతులు వడ్లమూడి హరికృష్ణ జోష్ణ దంపతులు ఉభయ దాతలుగా కళ్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. టిటిడి నుంచి వచ్చిన అర్చకులు ఉదయం పుణ్యాహవచనం హోమాలు నిర్వహించి స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ ఉత్సవానికి పట్టు వస్త్రాలను వడ్లమూడి నాగేంద్రబాబు లక్ష్మీ శిరీష దంపతులు తీసుకొని వచ్చారు. కళ్యాణోత్సవం అనంతరం వేద పండితులు తిరుమల కళ్యాణోత్సవంలో ఇచ్చేటువంటి శాలువా, రవికలను తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూలను ఉభయ దాతలకు ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ అమ్మాజీ దంపతులు అందజేశారు.

ఓటర్ లిస్టలను సరిచూసుకోవాలి

ప్రజాశక్తి-విడవలూరు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో బిఎల్ఒలు డెత్ ఓటర్స్ లిస్టులను త్వరితగతిన సరిచేసుకోవాలని మంగళవారం తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో మంగళవారం జరిగిన బిఎల్ఒల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇది నిరంతర ప్రక్రియ అని ఎప్పటి సమాచారం అన్లైన్లో పొందుపరచాలని తెలియజేశారు.

ఆధార్ నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి విడవలూరు : మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రతి ఒక్కరూ ఆధార్ నమోదు చేసుకొని సద్వినియోగపరుచుకోవాలని మండల ఎంపిడిఒ నగేష్ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామచంద్రాపురం సచివాలయంలో, ఊటుకూరు-1 గ్రామంలో హైస్కూల్‌లో 25, 26 తేదీలలో ఆధార్ క్యాంప్ నిర్వహించబడునని, అన్నారెడ్డిపాళెం, పెద్దపాళెం గ్రామాలలో 27,28 తేదీలలో ఆధార్ క్యాంప్ నిర్వహించ బడునని తెలిపారు.

అక్రమ లేఅవుట్‌లపై కొరడా..

ప్రజాశక్తి బిట్రగుంట : కావలి రూరల్ మండలం రాజువారిచింతలపాలెంలో అక్రమంగా వేసిన లేఅవుట్‌లను మంగళవారం ఎంపిడిఒ శ్రీదేవి జెసిపి సాయంతో రాళ్లను తొలగించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ శ్రీదేవి మాట్లాడుతూ కావలి రూరల్ మండలాల్లో నిబంధనలకు విరుద్ధంగా వేసిన లేఅవుట్లను గుర్తించి వాటిని తొలగిస్తున్నట్లు తెలిపారు. గుర్రం ప్రవీణ్ కుమార్ వేసిన మూడు ఎకరాల 60 సెంట్లు భూమిలో అక్రమంగా నాటిన రాళ్లను తొలగించామని, లే అవుట్‌కు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేనందున గుర్తించి తొలగించమని తెలిపారు.

ఆటోరంగంపై ప్రభుత్వం చిన్నచూపు..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్

ఆటో రంగంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం ఆధ్వర్యంలో మైపాడు, నర్సాపురం ఆటో యూనియన్ల జనరల్ బాడీ సమావేశాన్ని గంగపట్నం చాముండేశ్వరీ కళ్యాణ మండపంలో సిఐటియు జిల్లా కార్యదర్శులు పి.అశోక్‌కుమార్, పురుషోత్తం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్, జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్‌పోర్ట్ రంగంలో సెన్సార్ ట్రాకింగ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయడం ఆటో కార్మికులను ఇబ్బంది పెట్టడమేనని జిల్లా లోని, కందుకూరు, ఉదయగిరి, రాపూరు ప్రాంతం నుండి నెల్లూరు కస్పలదోర్వుకి సుమారు 100 కిలోమీటర్ల దూరం పైనే ఉంటుందని అంత దూరం నుంచి వచ్చి ఎఫ్‌సి చేసుకోవడం ఆటో డ్రైవర్‌కు కష్టసాధ్యమైపోతుందన్నారు. ఈ సెన్సార్ ట్రాకింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ పాత పద్ధతుల్లోనే నెల్లూరు, ఆత్మకూరు, కావలి, కందుకూరు ఆర్‌టిఒ కార్యాలయాల్లో యథావిధిగా ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇచ్చే విధానాన్ని కొనసాగించాలని, భారత న్యాయ సంహిత (బిఎన్ఎస్) 2023 సెక్షన్ 106(1), (2) ఉపసంహరించుకోవాలని, లైసెన్స్ కలిగిన ప్రతి ఆటో కార్మికుడికి వాహనమిత్ర రూ.15వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ప్రభుత్వంపై ఆధార పడకుండా ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల అనేకమంది అప్పులు చేసి ఫైనాన్స్ కంపెనీలలో ఆటో కొని జీవనం సాగిస్తున్నారని వీరికి బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు కూటమి ప్రభుత్వం అందజేయకపోగా జిఒ నెంబర్ 21, ఈ-చలానా, పెట్రోల్, డీజిల్ ధరలు ఇలా అనేక రకాలుగా భారాలు వేస్తుంది తప్ప ఆటో డ్రైవర్ సంక్షేమం గురించి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వాపోయారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎప్పటినుంచో ఈ ప్రభుత్వాలు పదే పదే కోరుతున్నా పట్టించుకున్న పరిస్థితులు లేవని వారన్నారు. ఇలాంటి పరిస్థితులలో ఆటో డ్రైవర్లందరూ ఐక్యమై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మికుల రక్షణ కోసం పోరాడే ఏకైక సంఘం నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సంఘం అన్నారు. ఈ సంఘం ద్వారా మన సమస్యలు పరిష్కారం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మైపాడు స్టాండ్ గౌరవాధ్యక్షులు ఖాన్ బాషా మాట్లాడుతూ ఆటో కార్మికులకు నగర పరిధిలో పార్కింగ్ ప్లేసులు కేటాయించాలని, ఆటో డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వమే ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు యూనిఫారం ధరించి ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ప్రయాణికులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలని, సాటి ఆటో కార్మికులతో సఖ్యతగా మెలగాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి ఆటో కార్మికులు సమాజంలో ఆదర్శంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, ఆటో యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు డి.మనోహర్, గంగపట్నం సిపిఎం కార్యదర్శి వెన్ను వేణు, మైపాడు నర్సాపురం ఆటో యూనియన్ కమిటీ సభ్యులు ఎం.శ్రీనివాసులు, బాబు, పి.గోపి, కే.శ్రీనివాసులు, ఎస్.కె.నజీర్, ఖాజా, హరిప్రసాద్, డేనియల్, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మృత్యువాత పడ్డ గొర్రెలు

గొర్రెలపైకి దూసుకెళ్లిన లారీ

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు - ముంబై జాతీయ రహదారిపై అచ్చమాంబ దేవాలయ సమీపంలో గొర్రెల మంద పైకి లారీ దూసుకెళ్లడంతో, 11గొర్రెలు మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. వేసవి కాలంలో మేతకోసం వేరే ప్రాంతానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు గొర్రెల కాపరులు కుంభగిరి నాగయ్యకు తీవ్ర గాయాలు కాగా సన్ను రమణయ్యకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 11గొర్రెలు మృతి చెందడంతో సుమారు రూ.2లక్షలు నష్టపోయామని వాపోయారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీసులు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వార్డు సభల్లో లబ్ధిదారులు గుర్తింపు

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన పి4 కార్యక్రమం ద్వారా నిరుపేదలను గుర్తించి వారి జీవన ప్రమాణలను పెంచేందుకు ప్రభుత్వం నిర్ణేశించి పి4 సర్వే వార్డుసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించనున్నామని వివిధ డివిజనుల ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో పి4 సర్వే వార్డు సభలను మంగళవారం నిర్వహించారు. 30వ తేదీ ఉగాది నాటి నుంచి సర్వే కార్యక్రమం ప్రారంభించానున్నారు. సర్వేలో భాగంగా వార్డు సచివాలయ కార్యదర్శులు ఇంటింటికి తిరిగి ప్రజలనుంచి సమాచారాన్ని సేకరించనున్నారు. స్థానిక డివిజను ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, నగర పాలక సంస్థ నోడల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులకు రాయితీతో రక్త పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని అపోలో క్లినికల్ ల్యాబ్‌లో కార్మిక సోదరులకు 25శాతం రాయితీతో రక్త పరీక్షలు చేయనున్నట్లు అపోలో క్లినిక్ ల్యాబ్ అధినేత షేక్ సంధాని తెలిపారు. తమ ల్యాబ్ ప్రారంభించి 29యేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు మూడు దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలకు నాణ్యతతో ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసి డాక్టర్లు, నిపుణులు, ప్రజల మన్ననలు పొందినట్లు తెలిపారు. రిటైర్డ్ అయిన ప్రభుత్వ ఉద్యోగులకు 30 శాతం రాయితీతో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. గతంలో దేశ సేవలో తరించిన మాజీ సైనికులకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి జన విజ్ఞాన వేదిక నిర్వహించే బిపి, సుగర్ వైద్య శిబిరంలో కూడా నామ మాత్రపు రుసుముతో సుగర్ పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంతో నియోజకవర్గంలోని, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులువి, బీడీ కార్మికులు, బేల్దారి కార్మికులు, ఆటో కార్మికులు, ఉపాధి హామీలో పనిచేసే కార్మికులు రాయితీ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. తమ ల్యాబ్‌ను ఎల్ఆర్‌పల్లిలోని రామాలయం వీధిలోకి మార్చామని కార్మికులు గమనించాలని కోరారు.

ప్రత్యేకజిల్లా ప్రతిపాదనను తీర్మానించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : భావితరాల భవిష్యత్తుకు, వలసల నివారణ, నిరుద్యోగ్యం నిర్మూలనకు ఉదయగిరి జిల్లా ప్రతిపాదనను సర్వసభ సమావేశంలో తీర్మాన ప్రతిపాదనను ఆమోదించాలని ఎంపిడిఒ అప్పాజీకి జిల్లా సాధన కమిటీ ప్రధాన కార్యదర్శి దస్తగిరి అహ్మద్, ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య కమిటీ సభ్యులతో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక ఎంపిడిఒ అప్పాజీకి వారు వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ బుధవారం జరగనున్న మండల సర్వసభ్య సమావేశంలో ఉదయగిరిని జిల్లా చేయాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని వినతిపత్రం అందజేశామన్నారు. ఈ సందర్భంగా స్పందించిన ఎంపిడిఒ సానుకూలంగా స్పందించి ఎంపిటిసి ప్రతిపాదిస్తే ఆమోదిస్తామని దానిని ప్రభుత్వానికి పంపుతామని తెలిపారన్నారు. కార్యక్రమంలో జిల్లా సాధన కమిటీ ఉపాధ్యక్షులు గాజులపల్లి రామిరెడ్డి పాల్గొన్నారు.

కార్మికులపై వేధింపులను ఆపాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

మండుటెండలో ఇబ్బందులు పడుతున్న కార్మికురాలు

కావలి మున్సిపల్ కార్యాలయంలో కార్మికులపై జరుగుతున్న వేధింపులు ఆపాలని సిఐటియు కావలి పట్టణ కార్యదర్శి వై.కృష్ణ మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులు వందల మంది పనులు చేస్తున్నారని, వీరు ఎవరి పని వాళ్లు ప్రశాంతంగా చేస్తుంటారని, అధికారులు మారినప్పుడల్లా రకరకాల మార్పులతో కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రశ్నించే కార్మికులు, నాయకులపై కొంతమంది శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్లు వేధింపులకు గురి చేస్తున్నారని, తరచుగా చేసే పనులను మార్చి దూర ప్రాంతాలకు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మహిళా కార్మికులను ఇద్దరు కార్మికులు వేయాల్సిన పుష్కార్డును ఒక మహిళ కార్మికురాలి చేతే పుష్కార్డు వేయిస్తూ వారిని ఇబ్బందులకు గురి చేస్తూ పుష్కార్డులు వేయిస్తున్నారని, ఇది చాలా దారుణమని ఒక ఇన్‌స్పెక్టర్ ఒక సెక్రటరీ ఇలా కార్మికులను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయాలు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కావడం లేదని తెలిపారు. కార్మికుల సమస్యలను సెక్రటర్లు ఇన్‌స్పెక్టర్లపై ఇన్స్పెక్టర్లు ఏమో సెక్రటర్ల పైన ఒకరిపై ఒకరు చెప్పుకొంటున్నారని విమర్శించారు. కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన కార్మికుల సమస్యలు ఏమి కూడా పరిష్కరించడం లేదని ఒక ఇన్‌స్పెక్టర్ ఒక సెక్రటరీ మరీ విడ్డూరంగా ఉద్దేశ పూర్వకంగా వ్యవహరిస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇలాంటివి వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో త్వరలో దశలవారీ ఆందోళన కొనసాగిస్తామని వీరి వ్యవహారాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

శాంతినికేతన్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అనంతసాగరం :

జనవరిలో జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్షల్లో స్థానిక శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు ఎస్.దీపక్ కుమార్, టి.ఇందు అద్భుత ప్రతిభ కనపరచి అర్హత సాధించారని స్కూల్ కరెస్పాండెంట్ ప్రభాకర్ తెలియజేశారు. ఈ మేరకు విద్యార్థులను కరెస్పాండెంట్, ప్రధానోపాధ్యాయురాలు భువనేశ్వరి, డైరెక్టర్ నరసింహులు అభినందించారు. విద్యార్థుల విజయానికి దోహదపడిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు

స్వచ్ఛంద అదనపు లోడు క్రమబద్ధీకరణ పథకాన్ని విద్యుత్ వినియోగదారులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్కో ఈఈ రమేష్ చౌదరి తెలిపారు. కోవూరు మండలం వడుగుపాడులోని ట్రాన్స్కో ఈఈ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని అదనపు లోడును సరైన విధంగా క్రమబద్ధీకరించేందుకు ఎపిఎస్‌పిడిసిఎల్ స్వచ్ఛంద అదనపు లోడ్ క్రమబద్ధీకరణ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా విద్యుత్ వినియోగదారులు తమ అదనపు లోడును 50శాతం డెవలప్మెంట్ ఛార్జీల రాయితీతో క్రమబద్ధీకరించుకోవచ్చన్నారు. ఇటువంటి మంచి అవకాశం జూన్ 30వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. ఎపిఎస్‌పిడి సిఎల్ ఇచ్చిన ఈ ప్రత్యేక అవకాకాన్ని విద్యుత్ వినియోగ దారులు వినియోగించుకుని అదనపు లోడును వెంటనే క్రమబద్ధీకరించుకోవాలన్నారు. ట్రాన్స్కో నిబంధ నల ప్రకారం ఈ రాయితీ గృహ వినియోగ దారులకు మాత్రమే వర్తింస్తుందన్నారు. స్వచ్ఛందంగా లోడును ప్రకటించి జరిమానాలు, కోతలను నివారించుకోవాలన్నారు. వాస్తవంగా ఒక కిలో వాట్కు డెవలప్మెంట్ చార్జీలు 1900 ఉంటే ఈ సబ్సిడీ ద్వారా కేవలం 1250 చెల్లిస్తే సరిపోతుంద న్నారు. దానికి సంబంధించి మరింత సమాచారం కోసం ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయాన్ని వినియోగ దారులు సంప్రదించాలన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని కుడితిపాలెం గ్రామంలో తిరంశెట్టి సీనయ్య (40) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ 25వ తేదీన మృతి చెందారు. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్ల మల్లికార్జున్ మృతుని కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయాన్ని అందించారు. మంచి పనులతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రజల మన్ననలు అందుకుంటుందని తెలిపారు.

మున్సిపల్ సిబ్బంది బెదరింపు సరికాదు

ప్రజాశక్తి-నెల్లూరు

డిప్యూటీ కమిషనర్‌కు సమస్యను తెలియజేస్తున్న సిపిఎం నాయకులు

కుటుంబ జీవనాధారం కోసం చిరు వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్న వారిపై మున్సిపల్ సిబ్బంది బెదిరింపు చర్యలు సరికాదని సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు కట్టా సతీష్ పేర్కొన్నారు. మంగళవారం ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ ఒవై.నందన్ దృష్టికి సమస్యను తీసుకెళ్ళి వివరించారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ వడ్డీ పాలెం సెంటర్లో రోజువారి బ్రతుకు కోసం బండి పెట్టుకొని టిఫిన్ వ్యాపారం చేసుకుంటూ జీవనోపాదం నింపుకుంటున్న వ్యాపారస్తులను నిన్న మున్సిపల్ సిబ్బంది వచ్చి వారిని బెదిరింపు చర్యలకు పాల్పడ్డారన్నారు. ఈ వ్యాపారం చేసుకునే సురేష్ అంకమ్మ వెంకటేశ్వర్లు వాళ్ళ కుటుంబం తెలిపిన వివరాల మేరకు రోజు ఏడు గంటలకు వచ్చి 11 గంటలకల్లా టిఫిన్ అంగడి ముగించుకుని ఇక్కడ ఏమీ లేకుండా బండిని కూడా తీసుకెళ్లిపోతాం అలాంటిది మా బ్రతుకుతెరువు ఇబ్బంది పెట్టే పరిస్థితిలో అధికారులు ఉన్నారని తెలియజేశారు. ఈ సమస్యపై మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గారికి అర్జీ ఇచ్చి సమస్య గురించి వివరించగా అధికారులను ఎవరిని కూడా వారి జోలికి రాకుండా నేను చేస్తానని చెప్తానని తెలియచేశారు. అదే విధంగా నవలాకుల తోట ప్రాంతంలోని హైస్కూల్ ప్రధాన రహదారికి సమీపంలో ఉందని, పాఠశాలకు విద్యార్థులు వచ్చి వెళ్లే క్రమంలో పలు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున స్పీడ్ బ్రేక్ ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా పాఠశాలకు సమీపంలో రైస్ మిల్లులు ఉండటం వల్ల ఆ ప్రాంతం నుంచి వచ్చే దుమ్ము కారణంగా విద్యార్థులు శ్వాసకోశ సంబంధిత సమస్యలతో బాదపడుతున్నారని, వాటిని అక్కడ నుంచి తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ కమిటీ సభ్యులు కట్టా సతీష్, అజీజ్‌బాయ్, నజీర్, మదు, ప్రసాద్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల బియ్యంలో చేతివాటం..

ప్రజాశక్తి-కోవూరు

అభం శుభం తెలియని అనాగరికంగా జీవిస్తున్న యానాదులు ప్రభుత్వం నుండి వస్తున్న సివిల్ సప్లయి రేషన్ బియ్యాన్ని పోతిరెడ్డిపాలెం రేషన్ డీలర్ చేతివాటంతో 170మంది రేషన్ బియ్యాన్ని అక్రమమార్గంలో బొక్కేస్తున్నాడు. ఈ క్రమంలో యానాదులు మండలం స్థాయి అధికారులు దృష్టికి పెడితే కూడా ఎలాంటి స్పందన లేదని యానాదులు, తమ గోడును కుల పెద్దలు యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్యకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. కెసి పెంచలయ్య కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఎంఎల్ఎ జాయింట్ కలెక్టర్ కార్తీక్‌కు విన్నవించగా జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం పోతిరెడ్డిపాలెం, చంద్రశేఖరపురం యానాదులకు రేషన్ పంపిణీ చేశారు.

విఎస్ షెడ్యూల్ ప్రకారం ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-కోవూరు

మండల కేంద్రంలోని కోవూరు మండలానికి సంబంధించి ధాన్యం కొనుగోలు రైతులకు గిట్టుబాటు కల్పించడంలో సొసైటీ ద్వారా 11 ధాన్యం కొనుగోలు కేంద్రాలుంటే ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కూడా విఎస్ షెడ్యూల్ చేసిన ప్రకారంగా రైతుల దగ్గర ధాన్యాన్ని కొనుగోలు చేశామనిని తహసిల్దార్ నిర్మలానంద బాబా తెలిపారు. ఇప్పటివరకు కోవూరు మండలానికి సంబంధించి దాదాపుగా 510 మంది రైతులు దగ్గర ధాన్యం కొనుగోలు చేశామన్నారు. దాదాపుగా 6000 మెట్రిక్స్ టన్నుల ధాన్యాన్ని పాడీ పర్చేస్ సెంటర్ ద్వారా కొనుగోలు చేశామన్నారు. సుమారు ఒకటిన్నర లక్ష గోతాలు రైతులకు ఇచ్చామని, కోవూరు నెల్లూరు మిల్లులకు ధాన్యం పంపించామన్నారు. జాయింట్ కలెక్టర్ ఇచ్చిన సూచనల మేరకు 6గంటల లోపు అన్లోడింగ్ చేయడం జరుగుతుందన్నారు. మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని సకాలంలో అన్లోడింగ్ చేస్తామన్నారు.

సర్వే పారదర్శకంగా జరపాలి

ప్రజాశక్తి-కోవూరు

పి4 సర్వే పారదర్శకంగా జరగాలని, తద్వారా గ్రామాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారిని గుర్తించి వారిని అభివృద్ధి పథంలో పయనింపజేయడమే పి-4 సర్వే ప్రధాన లక్ష్యమని ఇఒపిఆర్‌డి శ్రీనివాసులు తెలిపారు. మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీలో మంగళవారం పి-4 సర్వేకు సంబంధించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్ ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల్లో అత్యంత వెనుకబడ్డ 20శాతం కుటుంబాలకు సహాయం చేయడానికి, వారిని ప్రగతివైపు నడిపించడానికే ఈ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వెనుకబడిన వారిని గుర్తించి వారిలో ఆర్థికాభివృద్ధి మరింత పెంచడమే దాని ప్రధాన లక్ష్యమన్నారు. గ్రామ సర్పంచ్ పోలంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల గ్రామ సచివాలయ ఉద్యోగులు నిర్వహించిన పి-4సర్వేకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించారని, ఈ సర్వేలో ఏమైనా తప్పులు ఉంటే ఈ సర్వేలో వాటిని వివరించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సలీమ్, గ్రామస్తులు ఉన్నారు.

'వరల్డ్ ఓరల్ హెల్త్ డే'

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని చిరమణ గ్రామపంచాయతీలో ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ సుమిత్ర వర్ధిని ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలలో వరల్డ్ ఓరల్ హెల్త్ డే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా పిల్లలకు, విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దంత వైద్య నిపుణురాలు మాట్లాడుతూ అందరూ ప్రతి రోజు ఉదయం, రాత్రి భోజనం తర్వాత రెండుసార్లు దంతాలు శుభ్రపరుచుకోవాలని, ఏమైనా తిన్న తర్వాత నీళ్లతో పుక్కిలించి, శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.జ్యోతి రాణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ నెంబర్ ప్లేట్లు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని పలు గ్రామాలలో ప్రతి ఇంటికి నెంబర్ ప్లేట్లను ఇస్తున్నామని బజాజ్ కన్సల్టెన్సీ నియోజకవర్గ డివిజనల్ మేనేజర్ వన్నెం నాగరాజు, పి.బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఇదివరకే కొండమీద కొండూరు, కుప్పురుపాడు తదితర పంచాయతీల్లో ప్రతి ఇంటికి నెంబర్ ప్లేట్లు పంపిణీ చేశామని, అదేవిధంగా ప్రస్తుతం అనుమసముద్రం గ్రామంలోని వినాయక సెంటర్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలు ఎలాంటి అపోహలకు తావు లేకుండా ఈ నెంబర్ ప్లేట్లను తీసుకోవాల్సిందిగా ఏజెన్సీ వారు కోరారు.

మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్
కందుకూరు మునిసిపాలిటీ, కందుకూరు - 523105

ఆర్.ఓ.సి నెం. 179/2025/E1, 1734/2024/E1, 395/2024/E1, 401/2025/E1, 182/2024/E1, 411/2024/E1, 410/2024/E1, 401/2024/E1, 175/2024/E1, 1773/2024/E1, 656/2024/E1, 312/2025/E1

తేది: 25.03.2025

మొత్తం పనుల సంఖ్య : General Funds – 12 వర్కులు
మొత్తం పనుల అంచనా విలువ : 78.70 లక్షలు General Funds

'ఈ'-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండరు డాక్యుమెంట్ లభ్యమగు ప్రారంభ తేది 10 వర్కులకు : 26-03-2025 ఉదయం 10.30 గంటలు, 1 వర్కుకు : 27-03-2025 ఉదయం 10.30 గంటలు మరియు 1 వర్కుకు : 28-03-2025 ఉదయం 10.30 గంటల నుండి 'ఈ'-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండరు డాక్యుమెంట్ లభ్యమగు చివరి తేది 10 వర్కులకు : 09-04-2025 సాయంత్రం 04.30 గంటలు, 1 వర్కుకు 03-04-2025, సాయంత్రం 4.30 గంటలు మరియు 1 వర్కుకు : 07-04-2025 , సాయంత్రం 4.30 గంటలు, టెండర్లు సమర్పించుటకు చివరి తేది మరియు సమయం 10 వర్కులకు : 09-04-2025 సాయంత్రం 5.00 గంటలు, 1 వర్కుకు : 03-04-2025 సాయంత్రం 5.00 గంటలు మరియు 1 వర్కుకు : 07-04-2025 సాయంత్రం 5.00 గంటలు వరకు

ఇతర వివరములకు సంప్రదించవలచిన చిరునామా
www.tender.apeprocurement.gov.in
మునిసిపల్ కమీషనర్, కందుకూరు మునిసిపాలిటీ
కందుకూరు - 523105 (ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా)
ఫోన్ నెం: 9849906607, 08598-222009.